ప్రజాశక్తి

శనివారం 21 జూన్ 2025 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా







వరల్డ్ రికార్డు ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్ నుండి ధృవపత్రాన్ని అందుకుంటున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి

- వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్
- కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు ధృవీకరణ పత్రం అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : యోగాను ప్రపంచ దేశాలు అనుకరిస్తున్నాయని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంతో యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్ అన్నారు. ఇటీవల కష్ణా నదిలో నిర్వహించిన 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా' ఈవెంట్‌లో పడవలపై వేలాదిమంది యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డు సాధించిన నేపథ్యంలో శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి, ఫ్రాన్స్‌కు చెందన ఎలీసా రేనాల్డ్స్.... ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు వరల్డ్ రికార్డు ధృవకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలీసా రేనాల్డ్స్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి యోగాను చేరువ చేయాలనే లక్ష్యంతో కష్ణానదిలో ఈవెంట్‌ను నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం అభినందనీయమన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ...కలెక్టర్ లక్ష్మీశ జిల్లావ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి లక్షలాది మంది ప్రజలను యోగాలో భాగస్వామ్యం చేశారని చెప్పారు. కలెక్టర్ డా. జి లక్ష్మీశ మాట్లాడుతూ టీమ్ ఎన్‌టిఆర్ కృషి, ప్రజలు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగులు అందరి సహకారంతోనే వరల్డ్ రికార్డు సాధించగలిగామన్నారు. ఈకార్యక్రమంలో జెసి ఎస్.ఇలక్కియ, సబ్‌కలెక్టర్ కె.చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సిఇవో డాక్టర్ తరుణ్, ఏపి ఛాంబర్ సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్ కష్టాలు ప్రారంభం

- విత్తనాల కోసం రైతుల అవస్థలు
- పూర్తిస్థాయిలో సరఫరా చేయని ప్రభుత్వం
- ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి
- ఇక సాగునీటి కొరత సరేసరి
- ఇంకా పూర్తికాని ఏలూరు కాల్వ మరమ్మతులు





ప్రజాశక్తి - గన్నవరం : వరి విత్తనాల కోసం రైతులు పరుగులు తీయాల్సి వస్తోంది. ప్రభుత్వం రైతులకు సరిపడా విత్తనాలు సరఫరా చేయలేకపోతోంది. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. విత్తనాల ధరలు కూడా అధికంగానే చెల్లించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలంలో 22 వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే రైతులు విత్తనాల కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. గన్నవరం మండలంలో వ్యవసాయ శాఖ ద్వారా అసలు ఇప్పటి వరకు బిపిటి వరి విత్తనాలు సరఫరా చేయడం లేదు. 1061, 1318 వంటి లావు రకాలను మాత్రమే సరఫరా చేసింది. మండలంలో ఇప్పటికే 300 క్వింటాళ్లు వరి విత్తనాలు సరఫరా చేసినట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. అయితే రైతులకు మరో 100 క్వింటాళ్ల వరకు అవసరమవుతుందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు 500 క్వింటాళ్ల వరకు వరి విత్తనాలు అవసరమవుతాయని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాఖ సరఫరా చేసిన విత్తనాలు సగం మంది కూడా అందలేదనే వాదన ఉంది. వరివిత్తనాలు 30 కిలోల బ్యాగు రూ.1500. సబ్సిడీ పోను రూ.1110 రూపాయలకు సరఫరా చేశారు. వ్యవసాయ శాఖ వద్ద సరిపడా విత్తనాలు లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అధిక రేట్లకు కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 కిలోలు రూ.1400 నుంచి రూ.1500 వరకు విక్రయిస్తున్నారని అంటున్నారు. బిపిటి అయితే 25 కిలోలు రూ.1350 నుంచి రూ.1400 వరకు విక్రయిస్తున్నారని రైతులు చెప్పారు. మరోవైపు ఏలూరు కాల్వకు మరమ్మతుల పేరుతో సాగునీటి విడుదలను ఆపారు. ఈ కాల్వకు నీరు వస్తే గాని నారు మళ్లు పోయడం సాధ్యం కాదని రైతులు స్పష్టం చేస్తున్నారు. ఈసారి ఆటుపోట్లను అధిగమిస్తూ రైతులు ఖరీఫ్ సాగుకు సమాయత్తమవుతున్నారు. విత్తనాలతో మొదలైన సమస్య, సాగునీటి కటకటతో అవస్థలు పడుతున్నారు. ఆరంభంలోనే ఇబ్బందులు పడుతూ సాగుకు ఉపక్రమించాల్సిన దుస్థితి నెలకొంది. తొలకరి వర్షాల రాకతో రైతులు ఖరీఫ్ సాగు పనులు ప్రారంభించారు. పొలాలు దుక్కులు దున్ని, దమ్ములు చేసుకున్నారు. వరి

(మిగతా 2లో)



రిటైరైన రెవెన్యూ ఉద్యోగులకు జ్ఞాపికలు అందిస్తున్న సిసిఎల్ఎ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి, కలెక్టర్ లక్ష్మీశ

ప్రభుత్వానికి రెవెన్యూ వ్యవస్థ వెన్నెముఖ

- సిసిఎల్ఎ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి
- ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : పరిపాలనలో ప్రాచీన కాలం నుండి ప్రజలకు సేవలందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి వెన్నెముఖ లాంటిదని, రెవెన్యూ శాఖలలో పని చేసే ప్రతి ఉద్యోగి కీలకమని ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ ప్రతిష్టను మరింత ఇనుమడిరప చేసేందుకు కషి చేయాలని సీసీఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై రెవెన్యూ అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలకులు 1786, జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీనిని పురస్కరించుకుని ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న రెవెన్యూ డేను జరుపుతోందని తెలిపారు. ప్రభుత్వ పరిపాలనలో రెవెన్యూ శాఖది ప్రముఖ పాత్రని, అన్ని

(మిగతా 2లో)

పని గంటల పెంపుపై కార్మిక సంఘాల నిరసన



విజయవాడలో నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాలనేతలు



మచిలీపట్నం నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు

యుపి పాఠశాలలను కొనసాగించాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : యుపి పాఠశాలలను కొనసాగించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాలల పున: వ్యవస్థీకరణలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాలో యుపి పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా డీగ్రేడ్ చేస్తూ, 75 రోల్ ఉన్నచోట హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, వేసవి సెలవుల్లో పున: వస్థీకరణ చేసి ఈ విద్యా సంవత్సరం నుంచి 9 రకాల పాఠశాలలను అమలులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. యుపి పాఠశాలలను డిగ్రేడ్ చేయడం వల్ల పేద పిల్లలు, బాలికలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని, 5వ తరగతి ఉత్తీర్ణత పొందిన తర్వాత ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండే హైస్కూల్‌కి పంపాలంటే భద్రత రీత్యా తల్లిదండ్రులు పంపే పరిస్థితి ఉండని వివరించారు. ఈనేపథ్యంలో

(మిగతా 2లో)

30 వరకు వడ్డీ లేకుండా పన్నులు వసూలు

ప్రజాశక్తి - విజయవాడ : నగర ప్రజలు విజయవాడ నగర పాలక సంస్థకు చెల్లించే వివిధ పన్నులపై వడ్డీ లేకుండా చెల్లించేందుకు ఈనెల 30వ తేదీ వరకు గడువు విధిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి.సృజన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను, డ్రైనేజి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. అలా చెల్లించకపోతే జూలై 1వ తేదీ నుండి వడ్డీ పడుతుందని తెలిపారు.

33 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 33 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను శుక్రవారం ఆరో అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 33 మందిలో 14 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2.10 లక్షలు జరిమానా విధించారు. 19 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.1.90 లక్షలు, మొత్తం 33 మందికి రూ.4 లక్షల మేర జరిమానా విధించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : కొత్త రాజరాజేశ్వరిపేట ఫీడర్ వార్షిక తనిఖీ, మరమ్మతుల నిమిత్తం అమరావతి కాలనీ, సుబ్బరాజు నగర్, సుందరమ్మ దిబ్బ, న్యూ రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ కార్య నిర్వహణ ఇంజినీరు పి.రవీంద్ర బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు డి.కిరణ్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని కోరారు.

ఆందోళనలు, నిరసనలకు

ముందస్తు అనుమతి తప్పనిసరి

పోలీసు ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - మైలవరం : వివిధ సమస్యలపై ఏవైనా ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలంటే వారం రోజులు ముందుగా సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవాలని మైలవరం సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. కనీసం వారం రోజుల ముందుగా కార్యక్రమం నిర్వహించే పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని, కార్యక్రమం గురించి వివరించి స్టేషన్లో లభించే దరఖాస్తును పూర్తి చేసి ఉన్నతాధికారులను సంప్రదించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమ వివరాలను పరిశీలించిన తర్వాత అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే భారతీయ న్యాయ సంహిత, పోలీస్ యాక్ట్ కింద సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి కోసం దరఖాస్తుదారుని పేరు, చిరునామా, సంస్థలో సంబంధిత వ్యక్తి పోస్టు, ర్యాలీ, సమావేశం, ఊరేగింపు లక్ష్యం, కార్యక్రమం ప్రారంభం, ముగింపు సమయాలు, పాల్గొనే వారి సంఖ్య, రూట్ మ్యాప్, వాలంటీర్ నెంబర్లు, పేర్లు (ప్రతి 25 మందికి ఒక వాలంటీర్ ఉండాలి), అత్యవసరమైన సమయంలో సంప్రదించేందుకు, బాధ్యత వహించేందుకు సంబంధిత వ్యక్తుల వివరాలు, మైకు, డిజె ఉపయోగిస్తున్నారా లేదా, ఎన్ని వాహనాలు పాల్గొంటాయి, వీటిలో టూవీలర్స్, త్రీవీలర్, ఫోర్ వీలర్స్ సంఖ్య తెలియజేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వారు ప్రజా సమస్యలపై ఏదైనా ఆందోళన, నిరసన చేయాలంటే వారం రోజులు ముందుగా అనుమతి తీసుకోవాలని పోలీసులు జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆచరణ సాధ్యంకాని అనేక షరతులకు రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఉన్నతాధికారులను కలిసి అనుమతి తీసుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం గర్హనీయమని పేర్కొన్నారు. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల కార్యకర్తలకు, నాయకులకు ఆయా ప్రాంతాల్లో స్థానిక పోలీసులు ముందస్తు నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి నిర్బంధాన్ని ప్రయోగించినప్పుడు ప్రస్తుత కూటమి నేతలు ఖండించారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగిస్తామని, నిర్బంధాన్ని వ్యతిరేకిస్తామని ప్రకటించారని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను విస్మరించి ఇటువంటి ఆంక్షలు పెట్టడం గర్హనీయమని డి.వి.కృష్ణ పేర్కొన్నారు. ఈఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వారు ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేసుకోవడానికి, నిరసన తెలియజేయడానికి అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.

విపత్తుల నివారణపై మాక్‌డ్రిల్

ప్రజాశక్తి - విజయవాడ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆదేశాల మేరకు శుక్రవారం విపత్తు నివారణకు మాక్‌డ్రిల్ నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఊర్మిళ నగర్, పాత రాజరాజేశ్వరిపేట, జోజి నగర్ పరిసర ప్రాంతాలలో భారీ వర్షం, వరదలు వచ్చిన సమయంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు మైకులు ద్వారా చైతన్యం కల్పించారు. పునరావాస కేంద్రాల గురించి వివరించారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్ సోమ్రాజు, ఇంజనీరింగ్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది

మొదటిపేజీ తరువాయి

ఖరీఫ్ కష్టాలు ప్రారంభం

నారుమడి పెంచేందుకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతంలో పూర్వ పంట తాలూకా వ్యర్థాలను తొలగించి దమ్ము చేయించారు. అయితే ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేశాయి. మరోవైపు ప్రభుత్వం నుంచి విత్తనాల సరఫరా సకాలంలో జరగకపోవటంతో పొలాలు అదను తప్పే ప్రమాదం ఏర్పడింది. దీంతో అదును తప్పకుండా ఉండేందుకు బయటి మార్కెట్‌ను ఆశ్రయించి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు.

బోర్లు ఉన్న భూముల్లో....

బోర్ల సదుపాయం ఉన్న భూముల్లో రైతులు వరి నారుమడులు పోసుకున్నారు. ఎంటియు, బిపిటి, ఇతర సాధారణ రకాలను రైతులు ఎంపిక చేసుకుని నారుమడులు పోశారు. వీటితోపాటు రైతులు వెదజల్లే పద్ధతిలోనూ విత్తనాలను చల్లుకుని సాగుకు ఉపక్రమించారు. నారుమడి సిద్ధమవుతుండటంతో భూమిని దమ్ము చేయించి వరి నాట్లకు సన్నద్ధం చేసుకుంటున్నారు. మెట్ట గ్రామాల్లో బోర్ల కింద, కాల్వ కింద గ్రామాల్లో బోర్లు ఉన్నచోట నారుమళ్లు పోశారు. 20 రోజుల తర్వాత నారుమడి అందుబాటులోకి వస్తుందని రైతులు చెబుతున్నారు.

సాగునీటిపై రైతుల్లో ఆందోళన

గతేడాది ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికే కాల్వలకు సాగునీటిని విడుదల చేసింది. కానీ ఈసారి సాగునీటిపై రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈనెల 15వ తేదీన ఖరీఫ్‌కు సాగునీటిని విడుదల చేసినా ఏలూరు కాల్వకు మాత్రం నీటిని విడుదల చేయలేదు. ఈ కాల్వ మరమ్మతులు ఇంకా పూర్తికాలేదని చెబుతున్నారు. ఎప్పుడు విడుదల చేస్తారో కూడా చెప్పలేకపోతున్నారు. ఆ తర్వాత నీరు విడుదల చేసినా చివరి భూములకు నీరు చేరుతుందన్న నమ్మకం కలగడంలేదని కాల్వ శివారు భూముల రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన కాల్వలు, అనుబంధ కాల్వలు ఎక్కడ చూసినా వ్యర్థాలు, గుర్రపుడెక్క తూటుకాడతో నిండిపోయి ఉన్నాయి. తూటుకాడ తొలగించి సాగునీరు అందేలా చేస్తే సాగుకు ఆటంకం లేకుండా ఉండేది. కానీ తూడు తొలగింపు పనులు ప్రహసనంగా సాగుతున్నాయి. ఇప్పుడు తీరిగ్గా కాల్వల్లో తూటుకాడ, గుర్రపుడెక్క నివారణకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయిస్తున్నారు. నీటి తడి వల్ల తూటుకాడ నశించే అవకాశం ఉండదని, తిరిగి జీవం పోసుకుని సమస్య యథాతథంగా ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

1300 క్వింటాళ్ల వర్తి విత్తనాలు సరఫరా చేసాం

శివప్రసాద్, గన్నవరం వ్యవసాయాధికారి

ఖరీఫ్ సాగు నిమిత్తం మండలంలో ఇప్పటి వరకు 1300 క్వింటాళ్ల మేర వరి విత్తనాలు సరఫరా చేసాం. ఇంకా 80 క్వింటాళ్లు కావాలని ఇండెంట్ పెట్టాం. అయితే రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గర కొనుగోలు చేసే పరిస్థితి ఉంది. 1061, 1318 వంటి రకాలు మాత్రమే ఇచ్చాం. బిపిటి విత్తనాలు సరఫరా చేయలేదు. ప్రభుత్వం నుంచి ఇంకా విత్తనాలు రాలేదు. వరి సాగులో పాటించాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరిస్తున్నాము.

ఏలూరు కాల్వలో గుర్రపు డెక్క తొలగించి నీరు విడుదల చేయాలి

సూరగాని సాంబశివరావు, రైతు సంఘం మండల కార్యదర్శి

ఏలూరు కాల్వలో గుర్రపు డెక్కను పూర్తిస్థాయిలో తొలగించాలి. దీంతోపాటు కాల్వగట్లను బలోపేతం చేయాలి. రెండు మూడు రోజుల్లో నీటిని విడుదల చేయాలి. అధికారులు ఏలూరు కాల్వలో నీరు అనుబంధ కాల్వల్లోకి పూర్తిస్థాయిలో వెళ్లేలా నీటిని వదలాది. ముఖ్యంగా వరి విత్తనాలను పూర్తిస్థాయిలో రైతులకు సబ్సిడీపై సరఫరా చేయాలి. బిపిటి విత్తనాలు కూడా సరఫరా చేస్తే బాగుంటుంది. మండలంలో మరో 200 క్వింటాళ్ల మేర వరి విత్తనాలు రైతులకు అవసరం ఉంటుంది. వీటిని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

యుపి పాఠశాలలను కొనసాగించాలి

బాలికలు చదువుకు దూరమై డ్రాపవుట్‌లుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ స్థితిని ఆసరాగా తీసుకుని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ సంస్థల్లో చేర్చుకుంటాయని, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టానికి భిన్నంగా జరిగిన ఈ పున: వ్యవస్థీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టంలో ప్రతి కిలోమీటరు పరిధిలో ప్రాథమిక పాఠశాల, 3 కిలోమీటర్ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల, ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్నత పాఠశాలలు అందుబాటులో ఉంచి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య అందించాలని పేర్కొన్నారని గుర్తుచేశారు. ఈ చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వాలు ఖర్చు తగ్గించుకొనే సాకుతో ఈ రకంగా యుపి పాఠశాలలను రద్దుచేసి నిరుపేద గిరిజన, దళిత పేదల పిల్లలను విద్యను దూరం చేసే పరిస్థితిని తీసుకొస్తున్నాయని విమర్శించారు. ఈ విధానానికి వ్యతిరేకంగా జిల్లాలో అనేక చోట్ల తల్లిదండ్రులు ఇప్పటికే ఆందోళనలు జరిపారని తెలిపారు. దీనిపై జిల్లాలోని శాసనసభ్యులు తక్షణమే జోక్యం చేసుకుని నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌టిఆర్ జిల్లాలో పేదలు, దళిత, గిరిజనులు ఎక్కువగా ఉండే జగ్గయ్యపేట, నందిగామ, ఏ.కొండూరు, తిరువూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట, గంపలగూడెం, మైలవరం వంటి ప్రాంతాల్లో యుపి పాఠశాలలను రద్దు చేయడం వల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మరోవైపు ఈనెల 12న విద్యాసంవత్సరం ప్రారంభమైనా ఉపాధ్యాయుల బదిలీలు, యోగా సెలవులతో అడ్మిషన్లు పూర్తి కాలేదని తెలిపారు. అందువల్ల వెంటనే ప్రభుత్వం అడ్మిషన్లపై దష్టి పెట్టాలని కోరారు. ఈకాలంలోనే ఉపాధ్యాయులకు ఎస్ఎల్ఎస్ శిక్షణ ఇవ్వడం మరింత నష్టం కలిగిస్తుందని డి.వి.కృష్ణ పేర్కొన్నారు.

ప్రభుత్వానికి రెవెన్యూ వ్యవస్థ వెన్నెముఖ

శాఖలకు రెవెన్యూ శాఖ అనుసంధానమై ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలకు రెవెన్యూ శాఖ తల్లిలాంటిదని, అనేక శాఖలలో రెవెన్యూ సిబ్బంది సేవలు అందిస్తారని తెలిపారు. పాదర్శకమైన రెవెన్యూ సేవలు అందించిన్నప్పుడే ప్రజలు ప్రభుత్వ విధానాలపై సంతప్తి చెందగలుగుతారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ రెవెన్యూ డే వేడుకలను నిర్వహించుకోవడం ఆనందాయకమన్నారు. పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను 99 శాతానికిపైగా పరిష్కరిస్తున్నామని వివరించారు. నూరు శాతం పరిష్కరించి శాఖకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న ఆధునికతపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), అన్‌లైన్, చాట్ జిపిటి, వంటి టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేయడం ఎంతో గర్వంగా భావిస్తున్నామన్నారు. ప్రతీ ఏడాది రెవెన్యూ డే వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం ఉద్యోగుల గౌరవాన్ని మరింత పెంచుతుందన్నారు. రెవెన్యూ వేడుకల సందర్భంగా రెవెన్యూ రికార్డులు, సర్వే పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన నత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన పలువురిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివోలు కె.చైతన్య, కె.మాధవి, కె.బాలకష్ణ, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్, కోశాధికారి సిహెచ్.నరసింహ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ సేవలు వెలకట్టలేనివి

మంత్రి కొల్లు రవీంద్ర



రెవెన్యూ డేలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రెవెన్యూ శాఖ అందించే సేవలు వెలకట్టలేనివని, అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మత్స్య కార్పొరేషన్ చైర్మన్ పాపారావు తదితరులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఉద్యోగుల వారసులు 64 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. **మొవ్వ:** మొవ్వ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తాసిల్దార్ కె.మస్తాన్ తమ శాఖ ద్వారా అందించే సేవలను ప్రజలకు వెల్లడించారు. ఈ సందర్భంగా మొవ్వకు చెందిన ఏడుగురు సీనియర్ సిటిజన్స్‌ను, విశ్రాంత విఆర్ఓలు ప్రసాద్, శ్యామ్‌లను శాలువాలతో పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు. పలువురు విఆర్ఒలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. **పమిడిముక్కల:** గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షణతో రైతులకు, వృద్ధులకు రెవెన్యూ సిబ్బంది చేసిన సేవలు మరువలేని పమిడిముక్కల మండల తాసిల్దార్ నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందిని సన్మానించారు. **గుడ్లవల్లేరు:** స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బి.లోకరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్, ఎంపీడీవో టి విజయ సారథి పాల్గొన్నారు. **పామర్రు:** రెవెన్యూ డేను పురస్కరించుకొని పలువురు రెవెన్యూ విశ్రాంత ఉద్యోగులను పామర్రు రెవెన్యూ సిబ్బంది శుక్రవారం సన్మానించారు. పామర్రు తహసిల్దార్ రవికాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ పాల్గొన్నారు. **నందివాడ:** నందివాడ తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నందివాడ ఎమ్మార్వో ఎన్.గురుమూర్తిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, ఎఫ్‌డిఓ రవికుమార్, ఎంఈఓ డేవిడ్ రత్నరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, టిడిపి మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ఆర్ఐ గణేష్ పాల్గొన్నారు. **గూడూరు:** గూడూరు తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తహశీల్దారు డి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గూడూరు డీసీ చైర్మన్ పోతన స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేవీ రామకృష్ణ, అగ్రికల్చర్ ఏవో శివరామకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ కే సాయి, ఆర్ఐ ఝాన్సీ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: రెవెన్యూ వ్యవస్థ సమాజానికి వెన్నెముక లాంటిదని, ఈ వ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్క అధికారి చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని తాసిల్దార్ కుసుమకుమారి అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేసి పదవీ విరమణ చేసిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీవో రవికాంత్ పాల్గొన్నారు. **కంకిపాడు:** రెవెన్యూ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తాసిల్దార్ అవార్డును మండల తాసిల్దార్ వి.భవనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ఎమ్మార్వో అభినందనలు తెలిపారు. **ఘంటసాల:** ఉత్తమ తహసీల్దార్‌గా గుర్తింపు పొందిన ఘంటసాల తహసీల్దార్ బి.విజయప్రసాద్‌కు ఘన సత్కారం లభించింది. కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఆయనకు మండలంలోని రెవెన్యూ సిబ్బంది హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజనికుమారి, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, ఎంపిడివో సుబ్బారావు, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ పాల్గొన్నారు.

బ్యూటిఫికేషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో విస్తరించి ఉన్న చెన్నై-కలకత్తా 16వ నంబర్ జాతీయ రహదారిపై గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ పనులు ప్రారంభించారు. గన్నవరం గ్రామ పంచాయతీ నిధులతో సుమారు 2.7 కిలోమీటర్ల పొడవునా ఈ పనులను చేపట్టారు. ఎన్హెచ్ గ్రీనరీ నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ నుండి ఒక్కొక్కటి సుమారు రూ.1,400 విలువైన 500కు పైగా ఫాక్స్టెల్ ఫామ్ మొక్కలను తీసుకువచ్చారు. ఈ మొక్కలను స్థానిక కొత్తపేట నుంచి శ్రీనివాస హేచరీస్ వరకు జాతీయ రహదారి సెంట్రల్ డివైడర్ లో నాటుతున్నారు. అయితే ఎన్హెచ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ పనులు గ్రామ పంచాయతీకి పెనుభారంగా మారింది. గ్రామస్తుల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన గ్రామపంచాయతీ నిధులను రోడ్డు, డ్రెయిన్లు, తాగునీటి వంటి సదుపాయలకు వినియోగిస్తున్నారు. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు పర్యవేక్షిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మకం

శ్రీచైతన్య స్కూల్ వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన



ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘు నాయకులు

ప్రజాశక్తి-గుడివాడ : నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకుని దాని గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గుడివాడ పట్నంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న యాజమాన్యాన్ని విద్యార్థి సంఘ నాయకులు అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కమిటీ సభ్యుడు అమీర్, మండల నాయకులు సమీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాదిక్ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రావుకి సమాచారం అందించారు. అనంతరం అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన పాఠ్య పుస్తకాలు ఉన్న గదిని జగన్మోహన్‌రావు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా, మండలాల వ్యాప్తంగా అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు వేలకు వేలు ఫీజులు వసూలు చేయడంతో పాటు తల్లిదండ్రుల వద్ద నుంచి పుస్తకాల పేరుతో అధిక మొత్తం డబ్బులు వసూలు చేయడం దారుణమన్నారు. పుస్తకాలు తీసుకుంటేనే అడ్మిషన్ ఇస్తామని, క్లాసులకు అనుమతిస్తామని చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా కార్పొరేట్ విద్యాసంస్థలపై తనిఖీలు నిర్వహించి ఎక్కడైతే నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారో వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు: రైతులు ఆయిల్ పాం తోటలను పెంచడం వల్ల అధిక లాభాలు పొందటమే కాక దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడిన వారు అవుతారని జిల్లా ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జబర్లపూడి గ్రామంలో శుక్రవారం ఉద్యానవన శాఖ, చిన్న తరహా నీటిపారుదల శాఖ, పతంజలి యోగ, ఆయుర్వేద ఫార్మా సంయుక్తంగా ఏర్పాటు చేసిన పామాయిల్ తోటల పెంపకంపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జాతీయ వంట నూనెల ఉత్పత్తి మిషన్ ఆధ్వర్యంలో 2021వ సంవత్సరం నుంచి దేశంలో పామాయిల్ వంటి వంట నూనెల ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగా దేశంలో కొన్ని జిల్లాలను ఎంపిక చేసి ఆయిల్ పామ్ తోటలను పెంచేందుకు కార్యాచరణ చేపట్టారని తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఫలసాయం అందే ఈ పంట వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని, అంతర్ పంటల ద్వారా నెలవారి ఆదాయం పొందవచ్చని చెప్పారు. చిన్న తరహా నీటిపారుదల శాఖ అధికారి ఎస్వీ రత్నాచారి మాట్లాడుతూ ఈ తోటల పెంపకంలో డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగించడం వల్ల నీటిపారుదల తక్కువగా ఉన్న ప్రదేశాల్లో కూడా ఈ పంట పండే అవకాశం ఉందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఐఐఓపిఆర్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంపీ ప్రసాద్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఐ.జ్యోతి, పతంజలి ఫార్మా డీజీఎం జీవీ చౌదరి, మేనేజర్ టీవీ ప్రసాద్, మండల ఉద్యానవన శాఖ అధికారి మానస, డిప్యూటీ మేనేజర్ సుధాకర్, సర్పంచ్ ప్రసాద్, రంగ ప్రసాద్, ముదునూరు సర్పంచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ జిల్లా డైరెక్టర్ వెంకటేశ్వర్లు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ధర్నా

ప్రజాశక్తి-నందివాడ: గుడివాడ నియోజక వర్గంలో స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ జులై 9 గుడివాడ బంద్‌కు ఒద్దులమెరక రైతులు సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో గ్రామ రైతు సంగం నాయకులు పుట్టి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెడితే రైతులు వ్యవసాయం అసలే సంక్షోబంలో నుంచి దివాలతీసే పరిస్థితి ఏర్పడతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పల్లపోతు నాగరాజు, డొక్కు సుబ్రమణ్యం, శ్యామల ప్రసాద్, జొన్నలగడ్డ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు: కమ్యూనిస్ట్ నేత పూర్ణయ్య 20వ వర్ధంతిని పామర్రులో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బందరు రోడ్డు, స్థానిక నాల్గు రోడ్లకూడలి, శ్యామల పురం, కోతి బొమ్మ డొంక, గుడివాడ రోడ్డు న గల 105 మంది నిరుపేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. తొలుత పూర్ణ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడిశెట్టి సాంబశివరావు, పంచాయతీ సభ్యులు టి.కుమార్, టిడిపి నేతలు అంజిబాబు ప్రసాదు, జస్వంత్ నాగ్, ఘత్రిక్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సన్మానం

ప్రజాశక్తి-పామర్రు: విశ్రాంత వ్యవసాయాధికారి, పామర్రు సీనియర్ సిటిజెన్ శాఖ వ్యవస్థాపకులు పూసల కోటేశ్వరరావు 82 వ జయంతి పురస్కరించుకొని స్థానిక గోపీకష్ణ ట్రేడర్స్ నందు పద్మశ్రీ ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో పేద రైతులకు నూతన వస్త్రాలు, మిఠాయిలు ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి పూసల కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు పావని, వెంకటరమణ, బిందు శ్రీ, రోహిత్ ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, కళా పీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ, కార్యదర్శి హేమంత్ రెడ్డి సభ్యులు నూకలకొండ, కొల్లబత్తుల సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా జయలక్ష్మి

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా ఎం.జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొవ్వూరు నుండి బదిలీపై జయలక్ష్మి గుడివాడ వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందేలా కృషి చేస్తాన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జయలక్ష్మి హెచ్చరించారు.



ఆర్‌కెకు ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి-గుడివాడ: రక్తదాత అవార్డు అందుకున్న సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె)ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) రక్తదానం చేసినందుకు నెల్లూరులో ఘనంగా సత్కరించి అవార్డు రావడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, చరణ్, శివ, లంక రాంబాబు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

కఠారి జన్మదినోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ: మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్‌కి న్యాయవాది అల్లూరి హేమంత్‌కుమార్ శుక్రవారం కఠారి స్వగృహంలో కలసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ఈ తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తూ, బిసి మైనారిటీలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న ఈశ్వర్‌కుమార్ ఆరోగ్యంగా, ఆనందంగా వుండాలన్నారు.

పని గంటల పెంపు దుర్మార్గం

ధర్నాలో కార్మిక సంఘాల నేతలు

ప్రజాశక్తి -విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచడాన్నీ, మహిళలు 24 గంటలు పనిచేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం విజయవాడ ధర్నా చౌక్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఇ.వి నారాయణ, ఎఐటియుసి నగర అధ్యక్షుడు కె.ఆర్ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె.పోలారి మాట్లాడుతూ రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మిక వ్యతిరేకమని అన్నారు. తక్షణం లేబర్ కోడ్స్‌ను, దాని అనుబంధ రూల్స్‌ను ఉపసంహరించుకోవాలని అన్నారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా జూలై 9న జరగనున్న జాతీయ సమ్మెకు యావత్ కార్మికవర్గం ఐక్యంగా నిలిచి, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక దాడిని ప్రతిఘటించాలని అన్నారు. పని గంటలు పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు కలుపుకొని ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.దుర్గారావు, వై.సుబ్బారావు, జి.వెంకటేశ్వరరావు (కొండా) సిహెచ్.మురళి బి.లక్ష్మణ, మెడికల్ రిప్స్ నాయకులు యు.వి.కృష్ణయ్య, పి.శ్రీనివాసరావు ఎ.ఐ.టి.యు.సి నాయకులు వెంకట సుబ్బయ్య, రమణ, ఎం.సాంబశివరావు, ఐఎఫ్‌టియు నాయకులు శంకర్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** మంత్రివర్గం కార్మికుల పని గంటలు పెంచి పనిభా రం మోపటం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్‌సిహెచ్.సుప్రజ తెలిపారు. కార్మిక చట్టాలు కొనసాగించాలని సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ పనిగంటలు పెంచటం వల్ల మహిళలు రాత్రిపూట పని చేయాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తింప చేయాలని సుప్రజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు, సిఐటియు నాయకులు నాగరాజు, సురేష్, సామ్రాజ్యం, రమణ, వెంకటరమణ, నాగరాజు, వెంకటేశ్వరావు, బాబురావు కార్మికులు పాల్గొన్నారు.



విజయవాడలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్



తిరువూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం



తాగునీటి పైపులైన్ పునరుద్ధరించాలి

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : పశ్చిమ నియోజకవర్గంలోని గొల్లపాలెం గట్టు ప్రాంతంలో మంచినీటి సరఫరా పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ వి.సత్యబాబు విఎంసి అధికారులను కోరారు. శుక్రవారం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు పరిధిలోని కొండ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిశీలన నిమిత్తం సత్యబాబు స్థానిక పార్టీ నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. టిఎస్ స్ట్రీట్ కొండ ప్రాంతంలో కొద్ది కాలంగా ఎనిమిది అంగుళాల వాటర్ పైప్‌లైన్ పగిలి తాగు నీరు వృథాగా పోతుందని పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదన్నారు. వాటర్ పైప్‌లైన్ లీకేజ్ సమస్యను పరిష్కరించి తాగునీటి వృథా అరికట్టాలని విఎంసి కమిషనర్‌ను కోరుతున్నట్లు తెలిపారు. నగరంలో వాటర్ పైప్ లీకేజీల సమస్యలు కొనసాగుతున్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన నివారించేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. 50వ డివిజన్‌లో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన పెండింగ్ పెన్షన్లను ఈ 12 నుంచి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం 20వ తేదీ వచ్చిన విడుదల చేయకపోవడం పెన్షన్ దారులను ఇబ్బందులు గురి చేయడమేనంటూ ధ్వజమెత్తారు. ఈ పర్యటనలో 50వ డివిజన్ సిపిఎం నేతలు బి.అప్పారావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యార్థులకు చక్కటి విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక విద్యాధరపురం సొరంగం డౌన్‌లో ఉన్న జిఎన్‌ఆర్‌ఎం ఎలిమెంటరీ పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టై, బెల్టు, బూట్లను కార్పొరేటర్ రత్నకుమారి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 44వ డివిజన్లో ఉన్న పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పనకు తాను కృషి చేస్తున్నట్లు రత్నకుమారి వివరించారు. టిడిపి నాయకులు మైలవరపు దుర్గారావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషోర్, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి గుత్తేదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన గుత్తేదారులైన పలువురికి ఆలయ ఇఒ జరిమానాలు విధించారు. దుర్గగుడి పారిశుధ్యం విషయంలో నిబంధనలు అతిక్రమించి యాత్రికులకు అసౌకర్యం కలిగించినందుకు శానిటేషన్ కాంట్రాక్టర్ ఎజెల్ సెక్యూరిటీ సర్వీసెస్‌కి రూ.25 వేలు జరిమానా, యాత్రికుల వాహనాలు పార్కింగ్, టోల్‌గేట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు కాంట్రాక్టర్ -విఎల్‌డి ఏజెన్సీస్‌కి రూ.25వేలు జరిమానా విధించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ తెలిపారు.

లింగాల బ్రిడ్జి పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని లింగాల గ్రామంలో లింగాల కాజ్‌వేని స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. మునేటి దిగువ వైపు లింగాల కాజ్వేకి రైలింగ్ పోల్స్ తక్కువ ఎత్తులో ఉండటంతో ఆర్ అండ్ బి డిఇ పరశురాముడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనదారులు ఎడమవైపు వెళ్ళేటప్పుడు ప్రమాదం జరగకుండా ఉండాలంటే రైలింగ్ పోల్స్ ఎత్తులో ఉండాలని సూచించారు. దీంతో ఆర్‌అండ్‌బి డిఇ పరశురాముడు మాట్లాడుతూ ఎస్టిమేట్‌లో పోల్స్ గురించి లేదని ఉన్న పోలీస్‌కి స్టిక్కరింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోల్స్ ఎత్తులో ఏర్పాటు చేయాలని, రైలింగ్ పోల్స్ ఆనుకొని స్లాబ్ వేకపోవడంతో అరడుగు తేడాతో బ్రిడ్జి నిర్మించారని అన్నారు. నిధులు చాలకపోతే తీసుకువచ్చే బాధ్యత తనదన్నారు. బ్రిడ్జికి అంచున డేంజర్ లైట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట పెద్ది రామారావు, చిట్టూరి రమేష్, తొండపు జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గత సంవత్సరంలో చేసిన ఉపాధి హామీ బకాయిలు, ఈ సంవత్సరానికి సంబంధించిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని బోదవాడ గ్రామంలో శుక్రవారం సిఐటియు నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు తమకు వేతనాలు రావడం లేదని సిఐటియు నాయకులు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ఒక గ్రామంలోని కొన్ని వందల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండటంవల్ల పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సుమారు 6 వారాలపాటు పనులు చేసిన సందర్భంలో ఒక్కొక్కరికి మూడు నుండి నాలుగు వారాలు ఉపాధి హామీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



సచివాలయం వద్ద బాధితులతో మాట్లాడుతున్న నాయకులు

గత మూడు రోజుల నుండి గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు, తల్లికి వందనం పథకం పెట్టుకోవడానికి వస్తున్న నేపథ్యంలో కనీసం సచివాలయం వద్ద ఎవ్వరు ఉండడం లేదని తల్లిదండ్రులు సిఐటియు నాయకులు దృష్టికి తీసుకెళ్లిన సందర్భంలో వెంటనే వారు జగ్గయ్యపేట ఎంపీడీవో జి.నితిన్ తో మాట్లాడి సచివాలయం వద్ద తమ సిబ్బందిని ఉంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగ్గయ్యపేట మండల కార్యదర్శి ఎస్.కె గౌస్ మియా, మండల నాయకులు కోటా రవి, వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

22న జెఎల్‌ఎమ్ గ్రేడ్ 2 రాష్ట్ర సదస్సు

విజయవాడ : విద్యుత్ సంస్థలో 2019 నుండి విధులు నిర్వహిస్తున్న జెఎల్‌ఎమ్ గ్రేడ్ -2 (ఎనర్జీ అసిస్టెంట్లు) కు అసిస్టెంట్ లైన్‌మాన్ ప్రమోషన్లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డీమాండ్ చేస్తూ జూన్ 22న నెల్లూరులో సదస్సు నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ విజయవాడ సర్కిల్ రీజనల్ కార్యదర్శి జి.కనకలింగేశ్వరావు తెలిపారు. శుక్రవారం ప్రకనటలో తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ పేట సెక్షన్ కార్యాలయం ముందు కరపత్రం విడుదల చేశారు. రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

23న సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మాస్టర్ ప్లాన్ అమలు గురించి ఆలయ ఈవో వి. కె. శీనానాయక్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 23న దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ సుజనా ఆధ్వర్యంలో దేవస్థానం అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లాన్ అమలుపై సమీక్ష జరగనున్న క్రమంలో ఆ సమావేశంలో ఆలయ అభివృద్ధి పనుల స్థితిగతులు వివరించాలని ఈవో, దేవస్థాన ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.

ఏజెంట్ ఎఐలో భారత్‌కి అగ్రస్థానం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ :

కృత్రిమ మేధస్సుకు సంబంధించిన ఏజెంటిక్ ఏఐ వినియోగంలో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, దేశీయ వ్యాపార సంస్థల్లో 80శాతానికి పైగా ఎఐ ఏజెంట్‌లను తయారు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని ప్రముఖ ఆర్కిటెక్ట్ ఏఐ నిపుణుడు డాక్టర్ రాజేష్ కుమార్ వర్మ అన్నారు. కేబీఎన్ కళాశాల పీజీ కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "జెనరేటివ్ ఏ ఐ అండ్ ఏజెంటిక్ ఏఐ" అనే అంశం మీద ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా రాజేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు చేయటంతో పాటు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడం కోసం కంపెనీలు ఏఐని విభిన్న కోణాల్లో ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. దేశంలోని 10 శాతానికి పైగా అగ్రగామి కంపెనీలు జనరేటివ్ ఏఐ అంశం మీద ప్రయోగాలు చేస్తున్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఏఐని విస్తృతంగా వినియోగించుకోవడంలో దేశీయ సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం కనుగొనే దిశగా విద్యార్థులు పరిశోధనలు చేయాలన్నారు. ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బి.నారాయణరావు మాట్లాడుతూ దీర్ఘకాలంలో అధిక ప్రయోజనాలను పొందేందుకు పరిస్థితులకు తగినట్లుగా మార్చుకోగలిగిన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ వి.టి.రాం పవన్, పీజీ కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వాహనదారులు హెల్మెట్లు ధరించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించి లైసెన్స్ కలిగి వాహనాలు నడపాలని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో శుక్రవారం హెల్మెట్లు లేని వాహందారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ఇన్సూరెన్స్, లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్లకు వాహనం ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధన పాటించి వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలలను కుదించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: వైసిపి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం 17 ప్రాథమిక పాఠశాలల స్థాయి తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య 31 నుంచి 59 వరకు విద్యార్థులు ఉన్న తగ్గించాల్సిన అవసరం లేదన్నారు. మూడు కిలోమీటర్ల పైబడి హై స్కూల్ ఉంటే యూపీ స్కూల్ తీసేయొద్దని చెప్పారు. తక్కెళ్ళపాడు నుంచి షేర్ మహమ్మద్ పేటకి, వేదాద్రి నుంచి జయంతిపురంకి, అన్నవరం నుంచి బలుసుపాడుకి, ధర్మవరపుపాడు తండా నుంచి చిల్లకల్లు గ్రామాలలకి మ్యాపింగ్ చేయడం ద్వారా గ్రామంలో నుంచి మరో గ్రామానికి స్కూల్ కి వెళ్లడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడతారన్నారు.



చల్లపల్లిలో...



గుడివాడలో...

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు

ప్రజాశక్తి-చల్లపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం స్థానిక చల్లపల్లి కూడలిలో సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, మహిళలకు నైట్ షిఫ్టులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాక రామచంద్రరావు, జిల్లా రైతు సంఘం నాయకులు యద్దనపూడి మధు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ గంగాభవాని, మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం అర్బన్: కార్మికుల ప్రయోజనాలను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మచిలీపట్నం నవకళ సెంటర్లో శుక్రవారం కార్మిక సంఘాల ప్రతినిధులు ఒంటి కాలిపై నిరసన వ్యక్తం చేశారు. సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు మద్రపు పోలినాయుడు మాట్లాడుతూ కార్మికుల పని గంటలను పెంచడాన్ని తీవ్రంగా నిరసించారు. జులై 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు లింగం ఫిలిప్, ఏఐటీయూఎఫ్ నాయకులు వెంకటరామయ్య, సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి చిరువోలు జయరావు, ఏఐటీయూసీ నాయకులు ఒంటిపులి లక్ష్మణరావు, ఎర్రంశెట్టి ఈశ్వరరావు పాల్గొన్నారు.

గుడివాడ: కార్మికులు ఎన్నో పోరాటలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయడం దారుణమని సిఐటియు, ఎఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆర్‌సిపి రెడ్డి, చింతలూరి సత్యనారాయణ, ధనాల సత్యానారాయణలు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లంకా సురేంద్ర, పి రజని, శ్రీనివాస్, కొమ్ముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వంతెన ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి: పెద్దకళ్లేపల్లి శివారు గండువానిలంకలో శుక్రవారం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పర్యటించారు. ఎంపీ బాలశౌరి కృషితో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ మంజూరు చేసిన సీఎస్ఆర్ నిధులు రూ.40 లక్షలతో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ పర్యవేక్షణలో గొర్రుకోడు డ్రైనేజీపై నూతనంగా నిర్మించిన నూతన వంతెనను ప్రారంభించారు. నూతన కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలాలు పరిశీలించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ ను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, అవనిగడ్డ, మోపిదేవి మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పూషడపు రత్నగోపాల్, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, సర్పంచ్ అరజా సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు విల్సన్ మృతి

ప్రజాశక్తి-పామర్రు: సిపిఎం పామర్రు మండల కమిటీ సభ్యులు, సీనియర్ కమ్యూనిస్టు ముళ్లపూడి విల్సన్ (73) శుక్రవారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. గుడివాడ డివిజన్ కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా, సిఐటియు, బిల్డింగ్ కార్మిక సంఘం మండల నాయకులుగా, ప్రస్తుతం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా విల్సన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పార్టీలో క్రియాశీలకంగా నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారానికి పేదల అభ్యున్నతి కోసం పని చేశారు. విల్సన్ భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మల్యాద్రి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కార్యదర్శి వర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజేష్, ఆర్‌సిపి రెడ్డి, శీలం నారాయణ, మాజేటి శ్రీనివాసరావు, పామర్రు మండల కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, డాక్టర్ సురేష్ చంద్రారెడ్డి, నీలం మురళీకృష్ణారెడ్డి, చాట్ల రాంబాబు, చాట్ల శ్రీనివాసరావు, బిల్డింగ్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోపాలకృష్ణ, టిడిపి నాయకులు వర్ల చైతన్య, వైసిపి నాయకులు శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళి లర్పించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు బిఆర్ తులసీరావు, నిడుమోలు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య తదితరులు విల్సన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విల్సన్ మృతికి ఏపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.


నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు



వంద మందికి అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సీనియర్ జర్నలిస్ట్, పొట్లూరి దాబా డైరెక్టర్ కెల్ల రాం ప్రసాద్ అన్నారు. గన్నవరం మండలం వెంకటనరసింహాపురం లోని ప్రాథమిక పాఠశాలలో రాంప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు, సిబ్బందికి, కొందరు గ్రామస్తులకు సుమారు 100 మందికి అన్నదానం చేశారు.

ఆర్‌టిసి బస్సుల్లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విశాఖపట్నంలో జరగబోయే యోగ సభకు ప్రజలను తరలించే నేపథ్యంలో ఆర్టీసీ బస్సులను కేటాయించారు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు శుక్రవారం ఇబ్బందులు పడ్డారు.



వేరుశనగ సాగుకు నూరు శాతం సబ్సిడీ : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో వెయ్యి హెక్టార్లలో వేరుశనగ పంట సాగుకు కేంద్ర ప్రభుత్వం నూరు శాతం సబ్సిడీ ఇస్తోందని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా నూనె విత్తనాల మిషన్ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం నూనె విత్తనాలు ం వంటనూనెల జాతీయ మిషన్ కమోన్నతి యోజన కింద జిల్లాలో రబి కాలంలో 500 హెక్టార్లు, ఖరీఫ్ కాలంలో మరో 500 హెక్టార్లను ఒక క్లస్టర్ గా గుర్తించి రైతులకు నూతన వేరుశనగ వంగడాలను సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తుందన్నారు.వేరుశనగ వశిష్ఠ రకం నూరు శాతం రాయితీతో అందించి వేరుశనగ పంట విస్తీర్ణాన్ని పెంచడమే పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులలో శిక్షణ ఇచ్చి అధిక దిగుబడులు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. రైతులకు మార్కెటింగ్ సౌకర్యం తో పాటు ప్రాసెసింగ్ సౌకర్యాలు కూడా కల్పించాల్సి ఉంటుందన్నారు.ఈ పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నూనె విత్తనాల జిల్లా మిషన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు అయిందన్నారు. ఇందులో జిల్లా వ్యవసాయ అధికారి సభ్య కార్యదర్శిగా, ఉద్యాన శాఖ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, ఆత్మ ప్రతినిధులు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు, నాబార్డు ప్రతినిధులు, విత్తనాల ఏజెన్సీలు ఫుడ్ ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్‌ల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు. అలాగే జిల్లా కార్యనిర్వాహక కమిటీలో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగాను, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఖజానా అధికారి, ఆత్మ అధికారి సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్‌రావు, ఏడి మణిధర్, ఉద్యాన అధికారి జె జ్యోతి, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల కార్యక్రమ సమన్వయకర్త డి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సదుపాయాల కల్పనకు కృషి : ఎంపి

ప్రజాశక్తి-మోపిదేవి (చల్లపల్లి): గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరంలో ఎంపీ బాలశౌరి ఆధ్వర్యంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.65 లక్షలతో నూతనంగా నిర్మించిన బహుళ ప్రయోజన సామాజిక భవనాన్ని ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులతో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. పేద వర్గాల కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధుల సాధనలో ఎంపి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అగ్నికుల కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, కేసీపీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ సీఈఓ జి.వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, ఎంపీపీ కోట విజయ రాధిక, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచులు కొల్లూరి కోటేశ్వరరావు, పైడిపాముల కృష్ణకుమారి, అంకం మారుతీరావు, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), జనసేన పార్టీ అవనిగడ్డ, ఘంటసాల మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, కోన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ


ప్రజాశక్తి-మోపిదేవి: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు శుక్రవారం దాతలు ప్లేట్లను అందజేశారు. యార్లగడ్డ పూర్ణమల్లికార్జున ప్రసాద్, లక్ష్మీ దంపతుల కుమారుడు ధ్రువ పుట్టినరోజు సందర్భంగా ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మండవ వెంకటేశ్వరరావు, సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి, పంచాయతీ కార్యదర్శి వాకా రవికుమార్, హెచ్ఎం పరిశే రాంబాబు పాల్గొన్నారు.

డయేరియా నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-మోపిదేవి: డయేరియా నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మోపిదేవి మండలం పెద కళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు డాక్టర్ ఎం శ్రీరామ్, ఆర్థియా తెలిపారు. ఏఎన్ఎంలు ఆశ వర్కర్ల పి ఎస్ సి పరిధిలోని గ్రామాల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న కుటుంబాలను గుర్తించి ప్రతి ఇంటికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు 14 జింక్ టాబ్లెట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఏడాది వయసు నుంచి 40 సంవత్సరాలలోపు వారందరికీ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

150 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్టణం మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని సత్రవపాలెం గ్రామంలో రాష్ట్ర మంత్రికొల్లు రవీంద్ర పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కొల్లు ఫౌండేషన్ అధ్వర్యంలో శంకర్ హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోపు సత్యనారాయణ, మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి తలరి సోమశేఖర్ ఆధ్వర్యంలో 150 మందికి ఉచితంగా కంటి పరీక్షా నిర్వహించారు.కంటి సమస్యలు ఉన్న వారికి ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్‌కి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు సలీం, అయ్యప్ప, చెక్క గోవిందరాజు పాల్గొన్నారు.



లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మైలవరం : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మైలవరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని మురుసుమల్లి గ్రామానికి చెందిన గురజాల సాయిబాబు (29) పొక్లైన్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మైలవరంలో పనులు ముగించుకుని రాత్రి సమయంలో ఇంటికి వెళ్తుండగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో తిరువూరు నుండి మైలవరం వైపు వస్తున్న అశోక్ లేలాండ్ లారీ ఢీకొనటంతో సాయిబాబు తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. సాయిబాబుకు ఆరేళ్ల క్రితం వివాహమైంది. భార్య ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మకు బంగారు హారం అందజేత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు విజయవాడ విద్యాధరపురానికి చెందిన ఎ.శ్రీనివాసరావు కుటుంబంతో కలిసి బంగారు హారం సమర్పించారు. శుక్రవారం 105 గ్రాముల బరువు గల బంగారు హారాన్ని దుర్గమ్మ దేవస్థానానికి సమర్పించారు. దాతతో సహా ఆయన కుటుంబానికి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయకార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

హామీల అమలులో విఫలం

ప్రజాశక్తి - తిరువూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయి నా ఇచ్చిన హామీల ను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు ఆరోపించారు. తిరువూరులోని రాజీవ భవనంలో ఆయన ఆ పార్టీ నేతలతో కలిసి శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ముందు చంద్ర బాబునాయుడు సూపర్ సిక్స్‌తో పాటు, ఇంకా 170కు పైగా హామీలు ఇచ్చారన్నారు. నిరుద్యోగులకు సంవత్సరానికి నాలుగు లక్షల చొప్పున ఐదు సంవత్స రాలకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, రాకపోతే ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఈనాటి వరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. నెలకు ప్రతి మహిళకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు రూ. 20వేలు కూడా ఇవ్వలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లక్ష్మీ దాసు బొడ్డు ప్రకాశరావు, చిన్నంశెట్టి నాగేశ్వరరావు పాల్గొనినారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పిట్టల

ప్రజాశక్తి - మైలవరం : కాంగ్రెస్ మైలవరం మండల అధ్యక్షునిగా మైలవరానికి చెందిన పిట్టల నాగేశ్వరరావు నియమితులయ్యారు. జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ డే వేడుకలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : తహశీల్దార్ వారి కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రెవెన్యూ డే కార్యక్రమంలో సీనియర్ రెవెన్యూ కర్ణం, సిహెచ్.మురళీకృష్ణ మూర్తి, శ్రీరామ మూర్తిని సన్మానించారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సదరు కార్యక్రమంలో రెడ్డిగూడెం తహశీల్దారు జె.సుశీలా దేవి, డిప్యూటీ తహశీల్దార్ సతీష్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, సీనియర్ సహాయకులు రవికాంత్, జూనియర్ సహాయకులు వెంకటేష్, విఆర్‌ఒలు, గ్రామ సర్వేయర్స్, విఆర్‌ఎలు రైతులు పాల్గొన్నారు. **నందిగామ :** రెవిన్యూ డే వేడుకలు శుక్రవారం నందిగామ బాబు జగ్జజీవన్ రామ్ భవనం నందు ఘనంగా నిర్వహించారు. నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకష్ణ కేక్ కటింగ్ చేసి రెవిన్యూ డే ను ప్రారంభించారు.రెవిన్యూ డే గురించి ఉద్దేశించి రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రజలకు అందించే సేవలు, విపత్తు సమయంలో రెవిన్యూ సిబ్బంది అందించే సేవలు గురించి , అత్యవసర సమయంలో సిబ్బంది అందించే సేవల గురించి ప్రస్థావించారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ నందు సేవలు అందించి పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహసీల్దార్ సురేష్ , ఆఫీస్ రామకృష్ణ , సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సూర్యతేజ

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాలను ఆర్థికంగా బలపరుచుకుని దేశ అభివృద్ధికి దోహదపడాలని తిరువూరు కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.సూర్యతేజ అన్నారు. మండల న్యాయసేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం విద్యార్థులకు ఉన్న త విద్యను అందించాలనే ఉద్దేశంతో పలురకాల సంక్షేమ పథకాలను పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి, ఉచిత న్యాయ సహాయ న్యాయవాది మేకల నాగేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, సీనియర్ న్యాయవాదులు సంకురాత్రి జనార్ధనరావు, రాజవరపు శ్రీనివాసరావు, మొగ పర్తి సత్యం, షేక్ సుభాని, చిలకా హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నీతి ఆయోగ్ బృందం సమీక్ష

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం బ్లాక్‌లో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అమలుపై నీతి ఆయోగ్ బృందం సమీక్షా కార్యక్రమం నిర్వహించారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఎబిపి)లో భాగంగా నీతి ఆయోగ్ బృందం తాజాగా ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం బ్లాక్‌కి సందర్శన నిర్వహించి, బ్లాక్‌లో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (ఆర్థిక చేరుదల) అమలు స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సునీత శర్మ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం బ్లాక్‌లో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ విజయవంతంగా అమలవుతోంది. బ్యాంకింగ్ సేవలు గ్రామస్తులకు మరింత చేరువ అవుతున్నాయని తెలిపారు. ఎబిపి కోఆర్డినేటర్ శ్రీనివాస్ బ్లాక్‌లో ఆర్థిక చేరుదల పట్ల తీసుకుంటున్న చర్యలు, వాటి ఫలితాలపై సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలు, బ్యాంక్ ఖాతాల యాక్టివేషన్, సామాజిక భద్రతా పథకాలు, ఐపిపిబి సేవల వినియోగం వంటి అంశాలపై వివరించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ బుక్యా కవిత, డిప్యూటీ ఎంపీడిఒ మనోజ్, ఏపీఎమ్ శోభన్ బాబు, వెలుగు సిబ్బంది, మైక్రో సేవ్ ఎస్ ఎఫ్ఐసి రాష్ట్ర ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కోఆర్డినేటర్, ఐడిసిజి బృందం తదితర కీలక భాగస్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సేవల వినియోగాన్ని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నీతి ఆయోగ్ మరింత దృష్టి సారించింది. ఇటువంటి సమీక్షలు బ్లాక్ స్థాయిలో ప్రగతిని వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు అభిప్రాయ పడ్డారు.

కాండ్రపాడులో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు మండలం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కాండ్రపాడు గ్రామంలో 13 లక్షల రూపాయల సిసి రోడ్లకు, బ్రహ్మబోట్లవారిపాలెం గ్రామంలో 5 లక్షల రూపాయల సిసి రోడ్లకు ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు కూటమినేతలతో కలిసి శుక్రవారం సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. గ్రామంలో జిల్లా పరిషత్ గవర్నమెంట్ హై స్కూల్ లో చదువుకొని పదవ తరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన మామిడి సాయి,మామిడి రమ్య, గుగులోతు ప్రియాంకాలను కూటమి నేతలతో కలిసి తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో ప్రవేశాలకు ఎంపిపి ప్రచారం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో చేరే విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఎంపిపి మార్కపూడి గాంధీ అన్నారు. అడ్మిషన్లకు సంబంధించి మండలంలో వర్సిటీ గృహ వార్డెన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో నాణ్యమైన భోజనం, పాఠ్య పుస్తకాలు, నోటి పుస్తకాలు, దుప్పట్లు, అన్ని ఉచితంగా ఇస్తారని తెలిపారు. వార్డెన్ స్వామి మాట్లాడుతూ వాసవి గృహంలో మూడో తరగతి నుంచి 8వరకు ప్రవేశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసర లోకేశ్వరరావు, కొలూరి దేవదాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా నరసింహారావు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల తహశీల్దారుగా సిహెచ్.నరసింహారావు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కంచికచర్ల డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న వేమూరి మానస, కంచికచర్ల తహశీల్దారుగా ఇప్పటివరకు అదనపు బాధ్యతలు నిర్వహించారు. నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు గుడివాడ ఆర్డిఓ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసి సెలవుపై ఉన్నారు. తాజాగా నరసింహారావును కంచికచర్ల తహశీల్దారుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈమేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు.

తిరుపతమ్మ దేవస్థానంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలువడుతున్న శ్రీ తిరుపతమ్మ దేవస్థానాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ జాయింట్ కమిషనర్ ఏస్టేట్ భ్రమరాంబ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఆమె అమ్మవారిని దర్శించుకున్నారు. సీసీ కెమెరాలు, ప్రసాదాలు తయారీ, సానిటరీతో పాటు ఆలయంలో జరుగుతున్న పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రికులకు విక్రయించు ప్రసాదాల తయారీలో నాణ్యతపై క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. పులిహోర ప్యాకెట్లు తక్కువ సంఖ్యలో తయారీపై ఆమె అధికారులు వివరణ అడిగారు. ఆలయ నిర్వహణ అధికారి కిషోర్ కుమార్ ఎఇఒ జంగం శ్రీనివాసరావు సూపర్డెంట్ డివి రాజు లక్ష్మణ్ ఎఇ అరవిందు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం

పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసియున్న తిరుపతమ్మ అమ్మవారి గోపయ్య స్వామి బంగారు తలపాగా తయారుచేసే పథకానికి బాపట్ల జిల్లా అద్దంకి మండలం, గ్రామ వాస్తవ్యులు గుంజి కోటేశ్వరరావు వెంకటరత్నం దంపతులు రూ.13,001 లు విరాళంగా ఆలయ ధర్మకర్తలు బాలాజీ వెంకటరమణ, బెజవాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి, శేష వస్త్రం తీర్థ ప్రసాదం అందజేశారు.

పలుచోట్ల యోగాంధ్ర కార్యక్రమాలు



ఇబ్రహీంపట్నంలో యోగాలో ఉద్యోగులు, విద్యార్థులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : యోగా విద్య ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని డాక్టర్ జాకీర్ హుస్సేన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు. జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్రాలో భాగంగా స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో శుక్రవారం యోగా విద్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ యోగాభ్యాసం ద్వారా శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. తోటి వారికి యోగాభ్యాసం పట్ల అవగాహన కల్పించి రాష్ట్రం సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారడానికి తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూర్య నమస్కారాలు, సులభతర ఆసనాలు సాధన చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల్ మీరా, అధ్యాపకులు రాము, బందగిబేగ్, రవి, కృష్ణ, జ్యోతి పాల్గొన్నారు. **నందిగామ :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న ఉదయం నందిగామ పట్టణంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెయ్యి మందికి పైగా యోగా చేయనున్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లు నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ, నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు, నందిగామ మండల తహశీల్దారు సురేష్ బాబు, మున్సిపల్ ఎఇ శ్రీనివాసరావు, ఎంఇఒ పద్మావతి, ఎపిఒ శరత్ బాబు, ఎపిఎం రవీంద్రబాబు, ఆయుష్ శాఖ మండలం యోగాంధ్ర కో – ఆర్డినేటర్లు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ కవిత, సిఎంఎం సత్యవతి, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. **కంచికచర్ల :** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కంచికచర్ల మండల ప్రజా పరిషత్ పరిధిలో గల 17 గ్రామ సచివాలయాల్లో యోగా డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బిఎం.లక్ష్మి కుమారి తెలిపారు. కంచికచర్ల మండల పరిషత్తు పరిధిలోని గుర్తించిన మొత్తం 121 ప్రదేశాల్లో యోగ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంచికచర్లకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోనూ కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో యోగాడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. **విజయవాడ సిటీ :** ప్రతి వ్యక్తి జీవితంలో యోగా సాధన ఒక భాగంగా మారాలని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక కృష్ణవిద్యాలయం (ఇగ్నో) సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డిఆర్ శర్మ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఇగ్నో కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. నిత్యం యోగా సాధన అవసరం అని కొత్తపేట పోలీసు స్టేషన్ సిఐ ఎస్‌సిహెచ్.కొండలరావు తెలిపారు. యోగాభ్యాసం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శ్రీ విద్యాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అధినేత పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వించిపేట గాంధీ బొమ్మ సెంటర్ సమీపంలోని శ్రీ విద్యాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. **మైలవరం :** స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మైలవరంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల సహకారంతో శుక్రవారం మైలవరం పురవీధుల్లో యోగాంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం జెడ్‌సి జాస్తి వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదన్‌రావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

జన్మదిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కూటమి పాలనలో రాష్ట్రం అభివద్ధి పథంలో అడుగులు వేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని జిల్లాలోని పలు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. తల్లికి వందనం పథకాన్ని అత్యంత పారదర్శకంగా, హామీ మేరకు ప్రతి బిడ్డకు అమలు చేశామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడన్నారు. సంవత్సరం క్రితం జగన్ రెడ్డి బెట్టింగ్ మాఫియా వేధింపుల కారణంగా చనిపోయిన వారి పేరుతో ఇప్పుడు అరాచకం సృష్టిస్తున్నాడన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే జగన్ రెడ్డి పోలీసుల ఆంక్షలు ఎందుకు పాటించడం లేదో చెప్పాలన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు లోగిసెట్టి వెంకట స్వామి, బచ్చుల అనిల్, రూరల్ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరావు, పోలాటితిప్ప సర్పంచ్ మోకా రాజు, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగ రమేష్ పాల్గొన్నారు.

గూడూరు ఎంపిడిఒగా రామకృష్ణ

ప్రజాశక్తి-గూడూరు: మండల పరిషత్ పరిపాలన అధికారి కె.వి రామకృష్ణకు గూడూరు ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈవో కే.కన్నమనాయుడు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు ఎంపీడీవో అనూహ్య ప్రభుత్వ శిక్షణ తరగతులకు వెళ్లడంతో ఈఓపిఆర్డి బి.రాజేశ్వరి కొంతకాలం ఇంచార్జీగా వ్యవహరించారు. తర్వాత ఏఓగా ఉన్న మోటేపల్లి వనజ ఎంపీడీవో బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. ఇటీవల జరిగిన బదిలీలలో ఆమె అవనిగడ్డకు బదిలీ అయ్యారు. ఈ నేపధ్యంలో ఆమె స్థానంలో వచ్చిన కె.వి రామకృష్ణను గూడూరు ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేసారు.



సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు

పెనమలూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం పోరంకిలో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయబడిన చెక్కులను పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన బోడె ప్రసాద్‌కు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో మునిపల్లి బాలస్వామి నివాస గృహం దగ్ధం కాగా బాధిత కుటుంబానికి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోవ గోవర్ధన్ సహాయం అందజేశారు. రూ.7 వేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నలిగిల నరసింహారావు, నలిగిల బాబురావు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్లీంకార ఫౌండేషన్ సేవలు అభినందనీయం : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రంలో లక్ష మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ముందుకు సాగుతున్న క్లీంకారా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు శుక్రవారం అవనిగడ్డ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో క్లీంకారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గుడివాక లక్ష్మి పర్యవేక్షణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి .ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన జాబ్‌మేళాలో బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో క్లీంకారా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థుల విద్యకు తోడ్పాటు అందించడంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ ఎమ్‌డి దంపతులు గుడివాక బసవరావు లక్ష్మీ దంపతులను అభినందించారు. ఫౌండేషన్ ఎండి గుడివాక లక్ష్మి, జనసేన పార్టీ నాయకులు, ఫౌండేషన్ మేనేజర్ కృష్ణదేవరాయలు ఏర్పాట్లను పర్యవేక్షించగా ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిట్టిబాబు, జనసేన మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, డిసి చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులందరూ సమిష్టిగా కషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా వాహన చోదకులకు అవగాహన కల్పించాలని, ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించిన బందం, సమస్యను పరిష్కరించిన అనంతరం కూడా అదే బందం పర్యటించి అంతా సవ్యంగా ఉన్నట్లు తనకు నివేదించాలన్నారు. 2025 మే నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 69 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో 38 మరణాలు, 80 మంది గాయాలపాలయ్యారని, అత్యధికంగా జాతీయ రహదారులపై 28, రాష్ట్ర రహదారులు 3, ఇతర రహదారులపై 7 మరణాలు సంభవించినట్లు అధికారులు వివరించారు. గణాంకాలు పరిశీలించినప్పుడు సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల పట్ల తీవ్ర ఆవేదన కలుగుతోందని, అధికారులు మానవతా దక్పథంతో వ్యవహరించి ప్రమాదాల నివారణకు కషి చేయాలన్నారు. కానూరు నుండి పెనమలూరు వరకు ఉన్న మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి డివైడర్ పై రెయిలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర జంక్షన్లు, హైవే నుండి సర్వీస్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి సత్వర చికిత్స అందజేసి మరణాల సంఖ్య తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి మనీషా, భారత జాతీయ రహదారుల అధికార సంస్థ పిడి విద్యాసాగర్, మచిలీపట్నం నగరపాలక సంస్థ సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేష్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, ఏపీఎస్ఆర్టీసీ డీఎం పెద్దిరాజులు, రాష్ట్ర రహదారులు, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆకట్టుకుంటున్న చేనేత హస్త కళా ప్రదర్శన

ప్రజాశక్తి-గన్నవరం: భారత సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబంగా తయారు చేసిన వస్తువులతో రాయనగర్ కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్త కళల ప్రదర్శన పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహిళలు, యువతులు, యువత, వద్దులు ఈ ప్రదర్శన తిలకించడంతో పాటు అందమైన వస్తు వులు కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు చేనేత, పోచెంపల్లి, మంగళగిరి, ఉప్పాడ కాటన్ చీరెలు, దోవతులు తీసు కుంటున్నారు. యువతులు అందంగా కనిపించడానికి ఉపయోగపడే హస్త కళా వస్తువులు చూసి ఆహా..అనుకుంటున్నారు. వాటిని కొనుగోలు చేస్తున్నారు. పెద్దవాళ్లు పొందూర్ ఖద్దర్ బట్టలు చూస్తున్నారు. మార్కెట్లో కంటే తక్కువ ధరలకు అవి లభిస్తుండటంతో కొంటున్నారు. మహిళలు ఆడపిల్లలకు డ్రస్ మెటిరియల్లో కొత్త డిజైన్లు చూసి భలే ఉన్నాయని అనుకుంటూ వాటిని తీసుకోడానికి ఆసక్తి చూపుతున్నారు. చెక్కతో పలు ఆకతుల్లో తయారు చేసిన వస్తువులు అందరినీ ఆకర్షిస్తున్నాయి. కొయ్య బొమ్మలు, గాజు బొమ్మలు, కిచెన్ మెటీరియల్ ఇతర వస్తువులన్నీ ప్రదర్శనలో పెట్టారు. గత వారం రోజులుగా జనాలు ప్రద ర్శనకు వస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు హస్త కళా వస్తు ప్రదర్శన మహిళలతో కిట కిటలాడుతుందని నిర్వాహకులు చెప్పారు. ఇంకో 6 రోజులు మాత్రమే ఈ చేనేత హస్త కళా ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రజలంతా సందర్శించి తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేసి చేనేత, హస్త కళాకారులను ప్రోత్సహించాలని కోరుతున్నారు.

మండలి వెంకట్రామ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రామ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ స్వగృహం నుంచి కూటమి నాయకులతో కలిసి భారీ ర్యాలీతో బయలుదేరి వంతెన సెంటర్ వద్ద ఉన్న మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ క్షేత్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. **మోపిదేవి:** మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని యువ నాయకులు మండలి వెంకట్రామ్, సాయి సుప్రియ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వెంకట్రాం పుట్టినరోజు సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ మర్యాదలతో డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.



వ్యవసాయాధికారిగా ఉషారాణి

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు మండల వ్యవసాయాధికారిగా వెలివెల ఉషారాణి బాధ్యతలు స్వీకరించారు. మొవ్వ, చల్లపల్లి, అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ఆమె సుదీర్ఘ కాలం పనిచేశారు. బదిలీపై కంకిపాడు మండలానికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన మాధురి కిరణ్ కృత్తివెన్ను బదిలీ అయ్యారు.



హత్య కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని కవుతరం శివారు పసుబోట్లపాలెంలో ఇటీవల ట్రాక్టర్ డ్రైవర్ రేమల్లె వెంకట్రావు హత్యకు గురైన సంఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు గుడివాడ రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు శుక్రవారం వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ సిఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, గుడ్లవలేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ సిబ్బందితో ఎటువంటి ఆధారాలు లేనటువంటి అత్యంత క్లిష్టమైన ఈ కేసును చేధించినట్లు తెలిపారు. ఈ కేసులో నేరం చేసిన బాలుడిని, నేరం దాచిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని అదేవిధంగా తదుపరి విచారణ నిమిత్తం నేరానికి ఉపయోగించిన ఇనుపరాడును, బట్టలను సీజ్ చేశామని సిఐ తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ: ప్రతిఒక్కరూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ విజయఫ్లారెన్స్ పేర్కొన్నారు. శుక్రవారం గుడివాడ అర్బన్, రూరల్ ఏరియా పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలు జరగాలన్నారు. అలా కాకుండా చిన్న వయస్సులో వివాహాలు జరిగితే కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బికెడి భవాని, కె నాగజ్యోతి, ఎ జయంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు రంగమ్మ, సువర్చల, మృణాళిని, ఆర్ ఇందిర, జిఆర్‌పి లత, ఉమ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** పెనమలూరు మండల పరిధిలోని గంగూరు, గోసాల, వణుకూరు గ్రామాల్లో కిశోర వికాసం కార్యక్రమాలు నిర్వహించారు. వణుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ ఎల్ సులోచన రాణి లింగ వివక్షత, సంపూర్ణ ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం రఘురాం తదితరులు పాల్గొన్నారు. **నందివాడ :** మండలంలోని అన్ని గ్రామాలలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందివాడ హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మావతి పాల్గొన్నారు.





22న కార్డియాక్ కేర్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : డాక్టర్ ఎం.సుబ్బారావు సెంటర్ ఫర్ కార్డియాక్ కేర్ 'ఆరోగ్య' యూరాలజీ అండ్ గైనకాలజీ సెంటర్ ను ఈనెల 22న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. గుండె జబ్బులు కిడ్నీకి సంబంధించిన సమస్యలు గైనకాలజీ గర్భకోశ వ్యాధుల చికిత్సలను విజయవాడ నగర వాసుల కోసం అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. సూర్యారావుపేటలోని హాస్పటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మురళీకష్ణ మాట్లాడుతూ అత్యధిక వైద్య సదుపాయాలతో కూడిన డాక్టర్ ఎన్ సుబ్బారావు కార్డియాక్ మెడిసిన్ సెంటర్ ఆంధ్ర గైనకాలజీ సెంటర్ ను నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులు గర్భం, గర్భ సంబంధిత వ్యాధులతో పాటు రోబోటిక్ యూరో, అంకాలజీ హై రిస్క్ ప్రసవాలు ఆధునిక లేపరోస్కోపిక్ గైనకాలజీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

నగరంలో 'ఇండి రివర్' ఈవీ బైక్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న సన్ సిటీ హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 'ఇండి రివర్' ఎలక్ట్రిక్ బైక్ షోరూం నూతనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రివర్ ఇవి సేల్స్ జనరల్ మేనేజర్ కె.వెంకట దినేష్ మాట్లాడుతూ, 'ఈవి బైక్స్ విభాగంలో దేశంలో టాప్–10లో ఉన్నామన్నారు. 'ఇండియాలో ఏ ఈవి స్కూటర్‌లో లేనివిధంగా 55 లీటర్ల లోకబుల్ స్టోరేజ్, 43 లీటర్ల అండర్‌ఫేడ్ స్టోరేజ్ వంటి ప్రత్యేకతలు మా స్కూటర్లలో ఉన్నాయన్నారు. అనంతరం షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ మాలేపాటి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 50 వేల కిలో మీటర్ల వారెంటీతో ఈవి స్కూటర్‌లు విక్రయిస్తున్నామని చెప్పారు.

గృహ కార్మికులకు ప్రత్యేక చట్టం కోరుతూ వినతి

విజయవాడ : గృహ కార్మికులకు ప్రత్యేక చట్టం రూపొందించాలని మోంట్ ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ బ్రదర్ వర్గీస్, సిస్టర్స్ జెనస్టస్, లోలిత తోప్పో కోరారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఈ మేరకు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ కార్మికుల తరపు సుప్రీమ్ కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గృహ కర్మికులకు భద్రత చేకూరాలని, సంక్షేమ బోర్డ్ స్థాపించాలని వినతిపత్రం అధికారులకు అందజేసినట్లు తెలిపారు. మాంట్ ఫోర్ట్ సోషల్ ఇన్విట్యూట్ ప్రతినిధులు డోమెస్టిక్ వర్కర్ల తరపున వినతిపత్రాన్ని గురువారం అమరావతి సచివాలయంలో లేబర్ మినిస్టర్ వాసం శెట్టి సుభాష్‌కు అందజేసినట్లు తెలిపారు. లేబర్ డిపార్ట్మెంట్ అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడును కలిసి వినతిపత్రం అందించామని తెలిపారు. ఈనెల 21న ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవానికి ఆహ్వానించామన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ జోసెఫ్, వాసు, ఫీల్డ్ కోఆర్డినేటర్స్ జ్యోత్స్న, లక్ష్మి ప్రియ, ఉమా మహేశ్వరి, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

త్రిమూర్తి లైఫ్‌లైన్ హాస్పిటల్ ఆధునీకరణ

ప్రారంభించిన డాక్టర్ పూర్ణానంద్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సూర్యారావుపేట డోర్నకల్ రోడ్డులోని త్రిమూర్తి లైఫ్ లైన్ హాస్పిటల్‌ను పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రారంభించారు. ప్రముఖ హృదయ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పూర్ణానంద్ ఈ ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసుపత్రి ఆధునిక పరికరాలను, విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిఎల్ఆర్ గ్రూప్ ఎండి మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మణ రాజు మాట్లాడుతూ ఇంతకు ముందు కొన్ని విభాగాలకే పరిమితమైన ఈ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దామనీ చెప్పారు. 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందించడానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. 4 వెంటిలేటర్లతో కూడిన ఐసీయూ, కేర్ యూనిట్ తమ ఆసుపత్రి ప్రత్యేకత అని అన్నారు. గైనకాలజీ, జనరల్ సర్జరీ, యూరాలజీ, న్యూరాలజీ, డయాబెటాలజీ వంటి విభాగాలతో పాటు డయాలసిస్ యూనిట్లు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సామాన్యులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే సేవా దక్పథంతో ఆసుపత్రి సేవలందించనున్నట్లు లక్ష్మణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్ డిప్యూటీ జోనల్ మేనేజర్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న డాక్టర్ పూర్ణానంద్

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో జిల్లా ఈగల్ టీం, లయోలా ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారంలో భాగంగా 'డ్రగ్స్‌కి శవయాత్ర' దిష్టిబొమ్మతో ర్యాలీ, అనంతరం మానవహారాన్ని విజయవాడ వెటర్నరీ కాలనీ సెంటర్‌లో లయోలా కళాశాలలో విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఈగల్ టీం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.ధనుంజయ్ నాయుడు మాట్లాడుతూ యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. పూర్తి అవగాహనతో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చని, ప్రతి వ్యక్తి డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటివి మీ చుట్టుపక్కల వారు విక్రయించినా, వాడుతున్నట్లు తెలిసినా తక్షణమే పోలీస్ వారికీ లేదా 1972కి సమాచారం అందిస్తే పూర్తిస్థాయిలో అరికడతారని అన్నారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబీ జోసెఫ్, ఆంధ్ర లయోలా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కిరణ్ కుమార్, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ నెల 19 నుండి 26 వరకు విజయవాడ, పరిసర ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారంలో భాగంగా 'డ్రగ్స్ కి శవ యాత్ర" దిష్టిబొమ్మతో ర్యాలీ, మానవహారం ప్రతిజ్ఞా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయోలా ఇంటర్మీడియేట్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్, ఈగల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.వీరాంజనేయులు, మాచవరం సబ్ ఇన్‌స్పెక్టర్ శంకరరావు, లయోలా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శామ్యూల్ దయాకర్, శేఖర్, ఆర్.జాన్, ప్రకాశరావు, సత్య నారాయణ, భాస్కర్, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్‌కె.నజ్మా, కె.ప్రియాంక, బి.రమేష్, ఎన్.దేవమని, డి.వెంకటేశ్వరావు, ఎ.లీలావతి, లయోలా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


సహకార పరిశోధనలకు ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్‌స్టిట్యూట్, సహకార పరిశోధనలను నడపడానికి, సాంకేతిక అభివద్ధిని వేగవంతం చేయడానికి వినూత్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాంసంగ్ రీజినల్ ఇంచార్జి ఎల్. ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడానికి ఇండియన్ ఇన్విట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ (ఐఐటి మద్రాస్)తో అవగాహన ఒప్పందం ద్వారా పరిశ్రమ–విద్యాసంస్థల నిబద్ధతను మరింత పెంచింది అన్నారు. భారతీయ భాషలు, హెల్త్‌టెక్, జనరేటివ్ ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల కోసం ఏఐలో మార్గదర్శక పురోగతులపై ఈ భాగస్వామ్యం దృష్టి సారిస్తుందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా దృష్టికి అనుగుణంగా బలమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి శామ్‌సంగ్ నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు.

మైలవరం పాఠశాల కొనసాగించాలని ఆందోళన

ప్రజాశక్తి - మైలవరం : మా పిల్లలను మా బడిలోనే కొనసాగించాలని కోరుతూ మండలంలోని కొత్తగూడెం శివారు లక్ష్మీ నరసాపురం మండల పరిషత్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి సంఘీభావం తెలిపారు. లక్ష్మీ నరసాపురంలోని మండల పరిషత్ పాఠశాలలో 19 మంది విద్యార్థులు ఉన్నారు. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన మోడల్ పాఠశాలలో 4,5, తరగతులు చదువుతున్న 13 మంది విద్యార్థులను తరలించారు. దీంతో లక్ష్మీ నరసాపురం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గటంతో ఆ పాఠశాల మూతపడే అవకాశం ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలను మా పాఠశాలలో ఉంచండని ఆందోళనకు దిగారు. సంఘీభావం తెలిపిన సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయటంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని ఆ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని దీంతో ప్రైవేట్ పాఠశాలలు బలపడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ నాయకుల జోక్యం తగదని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా రాణిస్తున్నారని అన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎంఇఒ బాలుకు పాఠశాల పరిస్థితిని వివరించి వినత పత్రం అందజేశారు. అనంతరం ఎంఇఒ బాలు ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గర్నెపూడి అశోక్, ఎమ్మెస్ రావు, ఎం.వెంకటరామయ్య, ఆర్.రాంబాబు, జి.గోపాల్‌రావు, సిహెచ్.జమలయ్య, జె.వెంకటేశ్వరరావు, ఆర్.సత్యనారాయణ పాల్గొన్నారు.



మైలవరం ఎంఈఓ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులతో కలిసి ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

లా సెట్‌లో భవ్యశ్రీకి 22వ ర్యాంక్



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తిరుపతి శ్రీ పద్మావతి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ లా సెట్‌లో ఐదేళ్ల ఎల్. ఎల్.బి కోర్సు ప్రవేశ పరీక్షలో 22వ ర్యాంక్ సాధించిన భవ్యశ్రీకి ఆమె తండ్రి సంకా శ్రీనివాసరావుకు పలువురు అభినందనలు తెలిపారు. పేటకు చెందిన వ్యాపారి, శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, ట్రెజర్ కంభంపాటి రవి కుమార్, ఆర్యవైశ్య వాణిజ్య చైర్మన్ కొత్త పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలపై పోరాడాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

ప్రతి సమస్యపై న్యాయవాదులు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్లో శుక్రవారం మానవ హక్కుల పరిరక్షణ న్యాయవాదుల హక్కుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ లీగల్ న్యాయవాదుల ఫోరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, న్యాయవాదులు బూడిద నరసింహారావు, బెజవాడ బిక్షమయ్య, అశోక్ కుమార్, రాజశేఖర్, పధ్వీరాజ్, వెంకట్ రాజు, మాతంగి నరేష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

కొండపల్లి మున్సిపాలిటీ మొట్ట మొదటి చైర్మన్‌గా ఎన్నికైన టిడిపి సీనియర్ నాయకులు చెన్నుబోయిన చిట్టిబాబుకు ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్‌ను ఇస్లాం సంప్రదాయం ప్రకారం సన్మానించారు. పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి కార్యకర్తలు అండగా నిలిచిన వ్యక్తి చిట్టి బాబు అని, అలాంటి నాయకుడికి చైర్మన్ పదవి ఇవ్వటం ప్రతి కార్యకర్తకు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మహబూబ్, అప్సర్, జిలానీ భాష, సయ్యద్ బాబు, షమీఉల్లా (దుబాయ్) పయం భాష, జాన్ సైదా, నాగుల్, ఇమ్రాన్ అలీ తదితరులు పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు, మహిళలు, చిట్టిబాబు దంపతులను శాలువా, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం శ్రీధర్, సిఒలు వెంకన్న, వెంకట నరసమ్మ, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.